# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

(UGC - AUTONOMOUS)

Report on

## National Level Technical Symposium on Civil Engineering Technical Augury CITA'16

**Organized by Dept.of Civil Engg. - MITS**

**12 April 2016**



***Submitted by:*** **Dr. M. Chittaranjan, Professor, Dept.of Civil Engg**.

A National Level Student Symposium **CITA'16** was organized by the Department of Civil Engineering on 12th April, 2016. The objective of this Symposium was to provide a platform where students can interact and exchange their ideas, discuss the latest technologies and implement innovative ideas in the field of Civil Engineering. On the other side it can enhance the management skills and organizational skills of the students who were involved in organizing the symposium.

### Symposium Inauguration

During inaugural function, Dr. M. Chittaranjan, Professor and convener of this symposium welcomed all the participants to the Symposium CITA'16 and expressed his gratitude to the management and Principal for giving permission and financial support to organize the symposium. Dr. Y. Aamarnath, Professor and HOD of Civil Engineering has advised all the participants to utilize the opportunity to exhibit their talent and improve their confidence and competitive spirit. Prof. N. Kumara Swamy, Dean-Recognized Research Centre, in his speech appreciated the participants for their enthusiasm to develop Technical and Communication skills and to update their knowledge in the field of Civil Engineering, further he advised the students to prepare for paper presentation contest by their own, instead of copying from internet and others investigations. Dr. B. Rama Kumar, Vice Principal – Academics in his address, informed about the latest advancements and implementations in MITS such as MOOCS, modification of curriculum, teaching and learning methodologies and conveyed his best wishes to all the participants. Dr. C. Shashidhar, Professor of Civil Engineering JNTUA, Anantapuramu and Chief Guest of the Symposium in his address emphasized the importance of Technical skills, Organizations skills and communications skills to execute the projects successfully in the field of Civil Engineering. Further he advised the participants and students to update their knowledge and to cope up with the current and latest trends in Civil Engineering. The inaugural function has ended with the vote of thanks given by Mr. R. Raghavendra Kumar, Assistant Professor.

The participants attended selected from various engineering colleges from Kadapa, Ananatapuram, Chittoor, and Nellore districts for the following events.

- Paper Presentations
- Poster Presentations
- My Dream home
- Project Display

### Valedictory Function

The Chairman Sri N. Krishna Kumar appreciated the organizers for the smooth conduction of the program and addressed the gathering about the role of Civil Engineer in developing the Nation. During the valedictory function some of the participants expressed their feedbacks about the symposium. Many participants appreciated the queries asked by the judges in the paper presentation contest and they got inspired and motivated to learn the subject in depth knowledge with those queries. Some more participants appreciated the judgment given by the jury members of the symposium and hospitality given by the organizers. The Judges of various events in the symposium Dr.N.Krishnamurthy, AEE, Irrigation Department and Mr. A. Ahmed Nawaz Mohiddin, Assistant Professor SRIT, Anantapuramu explained about the assessment and evaluation methods followed in the various competitions to select the winners and appreciated all the participants for their efforts in various events. Later Cash Prizes and Certificates were distributed to the participants. Finally the Symposium has ended with the closing remarks given by the Convener.

**Paper Clips:**

# జాతీయ సదస్సులకు మిట్స్ కళాశాల పెట్టింది పేరు

**మదనపల్లె ప్రతినిధి ఏప్రిల్ 12 (కెఎన్ఎన్)** జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించడంలో మదనపల్లె మిట్స్ కళాశాల పెట్టింది పేరుగా చరిత్ర సృష్టిస్తున్నదని అనంతపురం జెఎన్‌టియుకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సి. శశిధర్ అన్నారు. అంతేకాక మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర్ చౌదరి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచారని, ఆయన విద్యార్థుల కోసం, వారి భవిష్యత్ కోసం తరచు జాతీయ, అంతర్జాతీయ సదస్సులను మదనపల్లె మిట్స్ కళాశాల లో నిర్వహిస్తూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతున్నారని అన్నారు. మంగళవారం మదనపల్లె మిట్స్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు ఒక్కరోజు జాతీయ స్థాయి టెక్నికల్ సింపోయిజంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధీ గా అనంతపురం జెఎన్‌టియుకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సి. శశిధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగాలలో సివిల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యత రోజు రోజుకు ముందుకు సాగుతున్నదని అన్నారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా ఈ విభాగములో చేరుతున్నారని, దీని ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడానికి గల మార్గాలను ఆయన వివరించారు. బేసిక్ నాలెడ్జ్‌ను సివిల్‌పై విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు. కొత్త, కొత్త ముడి పదార్థాలతో ఎన్నో కట్టడాలను నిర్మిస్తున్న ఈ తరుణంలో వాటిను గురించి పూర్తిగా అద్యయనం చేసి అవగాహన పెంచుకోవాలని అన్నారు. దీనితో పాటు ఆంగ్లం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని చక్కగా ఆంగ్లంలో మాట్లాడం నేర్చుకోడం అవసరమని అన్నారు. ఆంగ్లంపై పట్టు సాదించాలని సూచించారు. ఇతర ఇణజనీరింగ్ విభాగగాల వారికి ధృవీకరణ పత్రాలు ఉద్యోగాలకు ఎంతగానో అవసరమని, కానీ సివిల్ ఇంజనీరింగ్‌కు తెలివి తేటలు వుంటే ఎక్కడైనా రాణించగలరని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థులకు తెలియని ఎన్నో విషయాలను నిపుణుల ద్వారా తెలుసుకొనే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు స్ఫూర్తిని, అవగాహనను కల్పిస్తున్న మిట్స్ కళాశాల కరస్పాండెంట్, రాష్ట్ర ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర్ చౌదరిని అభినందిస్తున్నామని అన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మిగిలిన ఇంజనీరింగ్ కళాశాలలో కేవలం విద్యాభ్యాసం చేయించి పంపుతున్నారని కానీ మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యతో పాటు వృత్తి నేపుణ్యం, ఆదునిక పరికరాలపై అవగాహన, మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల ద్వారా దేశ, విదేశాలకు చెందిన నిపుణులను పిలిపించి విద్యార్థులకు వివరించడం చేస్తూ విద్యార్థులకు అనేక అవకాశాలను కల్పిస్తున్నారని అన్నారు. అంతేకాక దేశ, విదేశాలలోని పలు కంపెనీలతో ఒప్పందం కదుర్చుకొని ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా కల్పిస్తున్నారని అన్నారు. లక్షల రూపాయల ఖర్చుతో కూడుకొన్న ఈ కార్యక్రమాలను కేవలం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మిట్స్ కళాశాల కరస్పాండెంట్, ఎపిఎస్ఇసిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర్ చౌదరి చేస్తున్నారని ఆయనకు తాము ఎంతో ఋణపడి ఉన్నామని సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ అమర్‌నాథ్, డీన్ డాక్టర్ కుమారస్వామి, కన్వీనర్ డాక్టర్ చిత్తరంజన్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యకు విజయభాస్కర్ చౌదరి కృషి ప్రశంసనీయం




## అంగన్‌వాడీకి సరుకులు నిలపడం దారుణం

**కలికిరి, ఏప్రిల్ 12(కెఎన్ఎన్):** వాల్మీకిపురం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని కలికిరి మండలం పట్టణంలో అంగన్‌వాడీ లకు ఇచ్చే సరుకులను నిలపడం ఎంతవరకు సమంజసం అని సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలిముద్రలు మ్యాచ్ కాకపోవడంతో సరుకులు నిలిపివేసినట్లు అధికారులు సాకులు చెప్పడం చూస్తే పర్యవేక్షణ లోపం ఎంత ఉందో తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పేద పిల్లలు చదివే అంగన్‌వాడీ సెంటర్లకు అన్యాయం చేస్తే సీపీఎం పార్టీ గట్టిగా ఎదుర్కొంటుందని ఆయన హెచ్చరించారు

# భవిష్యత్తు సివిల్ ఇంజినీరింగ్‌దే

### జేఎన్‌టీయూ ఆచార్యులు శశిధర్

**కురబలకోట, న్యూస్‌టుడే:** భవిష్యత్తులో సివిల్ ఇంజినీరింగ్ కీలకపాత్ర పోషించనుందని అనంతపురం జేఎన్‌టీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సివిల్ విభాగం ఆచార్యులు డాక్టర్ సి శశిధర్ పేర్కొన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాతీయసదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శశిధర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో నిర్మాణ రంగం ప్రాధాన్యం మరింత పెరుగుతుందని, ఇందులో సివిల్ ఇంజినీరింగ్ ప్రముఖపాత్ర పోషిస్తుందన్నారు. ఇంజినీరింగ్ అభ్యర్థులు రోజురోజుకు కొత్తతరహా ఆలోచనలతో పరిశోధనలు చేపట్టాలని సూచించారు. పరిశోధనలతోనే భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్, డీన్ డాక్టర్ కుమారస్వామి, విభాగాధిపతి డాక్టర్ అమరనాథ్, సమన్వయకర్త డాక్టర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ శశిధర్

# 'సివిల్'తో ఉన్నత కొలువులు

### జేఎన్‌టీయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ శశిధర్

**కురబలకోట:** సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టు సాధిస్తే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అరచేతిలో ఉన్నట్లేనని అనంతపురం జేఎన్‌టీయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సి శశిధర్ అన్నారు. మదనపల్లె దగ్గరున్న అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో మంగళవారం జాతీయస్థాయి సింపోయిజం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పరంగానే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా లక్షల కోట్లతో కొత్త నిర్మాణాలు చేపడుతోందన్నారు. దీంతో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు కొదువ లేదన్నారు. ఈ కెరీర్‌కు తరగని డిమాండ్ ఉందని విద్యార్థులు దృష్టి సారించి మరింతగా రాణించాలని కోరారు.



మిట్స్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శశిధర్

సాక్షి Wed, 13 April 2016
epaper.sakshi.com/c/9651100